# డిజిటలైజ్ కానున్న ఆర్టీసీ సేవలు

విశాఖపట్నం,మార్చి 23, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)కి చెందిన బస్ టికెటింగ్, చార్జీల వసూలు సేవలు ఆటోమేట్, డిజిటలైజ్ చేయనున్నట్లు ఈటిక్సా క్యాష్ ఛైర్మన్ రాబిన్ రైనా తెలిపారు. ఇందులో భాగంగా 14 వేల 950 బస్సుల కోసం ఇంటెలిజెంట్ ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ రూపకల్పన, డెవలప్ మెయింటెన్ చేయనున్నామన్నారు. ఈ కాంట్రాక్ట్ వ్యవధి పని అమల్లోకి వచ్చిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు ఉంటుందన్నారు. రాబోయే కొద్ది నెలల్లో కార్యాచరణను ప్రారంభించాలని భావిస్తున్నామని పేర్కొన్నారు.